

నేడు మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాక

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్



ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాలలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెమినార్ హాల్లో 'మహిళా విద్యావేత్తల సాధికారత – వృత్తి, వ్యక్తిగత సమతుల్యత' అనే అంశంపై ఒకరోజు జాతీయ సింపోజియం నిర్వహించనున్నారు. ఉదయం నుంచి జరిగే ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌కు చేరుకుని, అక్కడ పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం తిరుగుపయనమవుతారు.

పందెం కోళ్లు సిద్ధం

- పుంజు ధర రూ.50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు
- మొదలైన పండగ సందడి

ప్రజాశక్తి- రాజోలు

సంక్రాంతి అంటే మూడురోజుల పండగే కావొచ్చు. కానీ ఆ పండక్కి ప్రధాన ఆకర్షణగా నిలిచే పందెం కోళ్లను సిద్ధం చేయాలంటే.. ఏడాదంతా శ్రమించాల్సిందే. పందెం కోళ్లను ప్రత్యేక శ్రద్ధతో సిద్ధం చేసే వాళ్లు కొందరైతే.. మంచి జాతులను ఏరి కోరి కొనుక్కునేవారు మరెందరో!. సంక్రాంతి నెల రోజులే ఉండటంతో పందేల రాయుళ్లు పుంజుల కొనుగోళ్లపై ద ష్టిసారించారు. మరోవైపు పండక్కి స్వగ్రామాలకు వచ్చేవారు రైలు, బస్సు టికెట్లను రెండు మూడునెలల ముందే బుక్ చేసుకున్నట్టుగానే.. ఉభయ గోదావరి జిల్లాల్లోని హోటళ్లు, లాడ్జీలను సైతం ముందే రిజర్వు చేసుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా కోడిపందేలను చూసేందుకు ఇక్కడికి వచ్చేవారి సంఖ్యా పెరుగుతూనే ఉంది. కరోనా సంవత్సరం మినహా ఇక్కడ సంబరాలు ఏమాత్రం తగ్గలేదు. ఈసారి కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. పండగకు ఇంకా రెండు వారాలే ఉండటంతో కోనసీమ లోని ముఖ్య కేంద్రాల్లో హోటళ్లు, లాడ్జీలన్నీ ఫుల్ అయిపోయాయి. ఒకటీ, రెండు ఖాళీలున్నా.. యజమానులు వాటిని డిమాండ్‌ను బట్టి సిఫారసుల మేరకు కేటాయిస్తుంటారు. హోటళ్లు, లాడ్జిలు ఫుల్‌కావడంతో ప్రయివేటు అతిథి గృహాలు, విద్యా సంస్థలకు చెందిన గెస్ట్ హౌస్‌లు, క్లబ్‌లకు చెందిన గదులను సైతం ముందుగానే సిద్ధంచేసు కుంటు ంటున్నారు. బంధువులు, స్నేహితులకు ఎలాగూ వారి నివాసాల్లో వసతి లభిస్తుంది. కోనసీమలో చెప్పు కోదగిన హోటళు 20, లాడ్జీలు 50 వరకు ఉన్నాయి. మరోవైపు పండగ రోజుల్లో గోదావరి జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలన్నీ సందర్శకులతో కిటకిటలాడుతుంటాయి. హోటళ్లలో వ్యాపారం ఎక్కువగానే సాగుతుంది. ప్రత్యేకమైన నాన్‌వెజ్ రుచుల కోసం వచ్చే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. నాన్‌వెజ్ మెనూలో ఆక్వా, సీ ఫుడ్, స్పెషల్ వంటకాలను ప్రత్యేకంగా సిద్ధం చేస్తుంటారు. కొందరు ముందుగానే ఆర్డర్లు ఇస్తుంటారు.

పందెంరాయుళ్ల హడావుడి

సంక్రాంతి నెల పట్టినప్పటి నుంచి కోడి పందేలు ఎప్పుడు జరుగుతాయా అని పలువురు ఎదురుచూస్తుంటారు. సంక్రాంతి పండగ సంస్కృతిలో కోడి పందేలు భాగమయ్యాయి. పండగ మూడు రోజులు పందెంరాయుళ్ల హడావుడి అంతాఇంతా కాదు. పండగ మరి రెండు వారాల్లో రానున్నది. ఈ నేపథ్యంలో తీరప్రాంతంలోని గ్రామాల్లో ఉత్సాహంగా ...



ఉర్రూతలూగుతూ కోడి పందేలకు సన్నద్ధమవుతున్నారు. నిత్యం కోళ్లకు బలమైన ఆహారంతోపాటు వ్యాయామం చేయించి సంక్రాంతి పండగ ఎప్పుడు వస్తుందా, కోడి పందేలు ఎప్పుడు వేద్దామా అనే రీతిలో పుంజులను తయారు చేస్తారు. కోడి పందేల్లో ప్రావీణ్యం ఉన్న వారు కుక్కుటి శాస్త్రాన్ని అనుసరిస్తారు. పందెం వేసే రోజున నక్షత్రాన్ని బట్టి తారాబలం చూసి కోడి రంగు, జాతిని ఎంపిక చేసి ఆ రోజున ఏ పుంజుతో పందెం వేయాలో ప్రణాళికలు రూపొందించే పనిలో తీర ప్రాంతవాసులు నిమగ్నమయ్యారు. గ్రామాల్లో కుటుంబం, బంధువుల సమక్షంలో కోడి పందేలు వేసుకునేందుకు ఇప్పటి నుంచే పలువురు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తీర ప్రాంతంలోని రాజోలు, పి.గన్నవరం, ముమ్మిడివరం నియోజకవర్గాలలో గత కొన్నేళ్లుగా కోడిపందాలు నిర్వహిస్తున్నారు. ఈ పందాలకు జిల్లావాసులే కాకుండా పశ్చిమ జిల్లావాసులతో పాటు తెలంగాణరాష్ట్రం నుంచి కూడా పెద్దసంఖ్యలో పందెంరాయుళ్లు తరలివస్తుంటారు. ఈ క్రమంలో రానున్న సంక్రాంతికి రాజోలు నియోజకవర్గంలో 216 జాతీయ రహదారి సమీపంలో కోడిపందాలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఐదు నెలల ముందు నుంచే..!

సంక్రాంతి పండుగ జనవరిలో వస్తుంది. అయితే ఆ పండుగకు ఐదు నెలల ముందు నుంచే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు. వివిధ రకాల జాతుల కోడిపుంజులను రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేస్తారు. అదే స్థాయిలో వాటికి బలవర్ధకమైన ఆహారం అందజేస్తారు. డ్రై ఫ్రూట్స్ పెట్టి పెంచుతుంటారు. అంతేగాక వాటికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తుంటారు. పుంజుల సంరక్షణకు ప్రత్యేకంగా ముగ్గురిని ఏర్పాటు చేస్తారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వీరు వాటికి ఆహారం, శిక్షణ, విశ్రాంతి తదితరాలను చూస్తుంటారు. ఉదయాన్నే ఐదు గంటల కల్లా కోడి పుంజులను బయటకు తీసి కాసేపు చల్లటి గాలి శ్వాస తీసుకునేలా చేస్తారు. అనంతరం చుట్టూ వలయంగా ఏర్పాటు చేసి దాంట్లోకి వదిలి పరుగెత్తిస్తారు. బరిలో నిలిచేప్పుడు పుంజులు తొందరగా అలిసిపోకుండా ఎంతసేపైనా ప్రత్యర్థి పుంజును ఢీకొనేలా వాటికి శిక్షణ ఇస్తారు. ఇలాంటి శిక్షణలో భాగంగా పుంజు దేహంలో పేరుకుపోయిన కళ్లెను బయటకు తీస్తారు. స్విమ్మింగ్ చేయిస్తారు. బాదం, పిస్తా పప్పు, ఖర్జూర, కిస్‌మిస్‌లను నానబెట్టిన పాలను సిరంజిల ద్వారా వాటికి పట్టిస్తారు. ఒక్కో పుంజుకు రోజుకు వంద నుంచి రూ.700 వరకు ఖర్చు చేస్తారు. పందానికి తయారయ్యే పుంజులకు రూ.50 వేల నుంచి రూ.లక్షకు పైనే ఖర్చు చేస్తారు. పందెపు కోళ్లను తయారు చేయటంలో నిర్వాహకులు తీసుకునే జాగ్రత్తలు చూస్తే ఆశ్చర్యం చెందాల్సిందే. ఇలా సిద్ధమైన ఒక్కో పుంజు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. పందేలు వేసే కోడి పుంజుల్లో తెల్ల నెమలి, కోడి నెమలి, గౌడ నెమలి, కాకి డేగ, నెమలి కక్కెర, నల్ల కక్కెర, రసంగి, గాజు కక్కురాయి, అబ్రాస్, ఎర్రడేగ వంటి జాతులు ఉంటాయి.

పాసు పుస్తకాల పంపిణీని పూర్తి చేయాలి

కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని వేగవంతం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, ప్రజల్లో ప్రభుత్వంపై పాజిటివ్ పర్సెప్షన్, పెండింగ్ రైల్వే పనులు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన చేసి పనులు పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూముల లావాదేవీలు, సరిహద్దులు, రికార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలలనఆనరు. మందులు, సదుపాయాల కల్పనపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లాలో ఎరువులు తగినంతగా అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను సచివాలయ సిబ్బంది ద్వారా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి వై.మేఘస్వరూప్, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, ఆర్‌డిఒలు ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, ఇన్‌ఛార్జి డిడిఒ పి.వీణాదేవి, సిపిఒ ఎల్.అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి ఫూలే సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- కడియం

దేశంలో మహిళా విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.రమేష్‌బాబు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు బ్యూలా రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, హెచ్‌ఎం టి.సత్యనారాయణ మాట్లాడారు. బాలికల విద్య కోసం, మహిళల చదువు కోసం సావిత్రిబాయి పూలే పడ్డ కష్టాలను వివరించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల వి.శాస్త్రి, బి.అబ్బాయి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.అనిత, నాయకులు గండి స్వామి ప్రసాద్, డిటివిఎస్.నాగేంద్ర పాల్గొన్నారు.



బొకేను అందిస్తున్న రాంబాబు తదతరులు

జిజిహెచ్ సూపరింటెండెంట్‌ను కలిసిన స్వర్ణాంధ్ర సభ్యులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం సిటీ

రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ పివివి.సత్యనారాయణను స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు, రోటరీ క్లబ్ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్ సిపి.రెడ్డి, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, జర్నలిస్టు ఎన్.రాంబాబుతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సత్యనారాయణతో తనకు మూడు దశాబ్దాలు అనుబంధం ఉందన్నారు. కాకినాడలో ఉన్నప్పుడు అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయడంతో పాటు పేదలకు ఉచిత వైద్య సేవ శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్ బాలయోగికి అత్యంత సన్నిహితులుగా సత్యనారాయణ తాను ఉండేవారమని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్ సత్యనారాయణ కృషి చేయాలని, దీనికి కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు, నగరంలోని ప్రముఖులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని రోటరీ పూర్వపు అసిస్టెంట్ గవర్నర్ సిపి.రెడ్డి సూచించారు. కార్డియాలజీ వార్డుకు కావాల్సిన ఎసిని అందించడానికి సిపి.రెడ్డి ముందుకొచ్చారు. వారి వెంట నవీన్, బంటి, గెడ్డం శ్రీను తదితరులున్నారు.

రైతులకు నూతన పాస్ బుక్‌ల అందజేత

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో శుక్రవారం పలుచోట్ల రైతులకు నూతన పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామసభలను నిర్వహించారు.

రాజమహేంద్రవరం రూరల్ : రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం రాజవోలులో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజవోలు, బొమ్మూరు, హుకుంపేట గ్రామాలకు సంబంధించి మొత్తం 1,086 పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ కావాల్సి ఉండగా, ప్రస్తుతం 763 పాస్ పుస్తకాలు అందాయన్నారు. మిగిలిన వాటికి సంబంధించిన చిన్నచిన్న సవరణలు పూర్తిచేసి ఎటువంటి ఖర్చు లేకుండా రైతులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మార్ని వాసుదేవ్, టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఎం.ప్రసాద్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ సునీల్‌ఆర్మ్‌స్ట్రాంగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : రైతులు తమ వ్యవసాయ భూముల కొలతలకు సంబంధించి, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా వారికి సంబంధించిన భూమికి ఎల్‌పి నెంబర్ కేటాయించామని తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వెలగదుర్రులో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. మాన్యం భూముల సమస్యలను సైతం పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇప్పటికే రీ సర్వే జరిగిన గ్రామాల్లో గతంలో జారీ చేసిన భూ హక్కు పత్రాల స్థానంలో ప్రభుత్వ లోగోలతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముదునూరి రవీంద్రరాజు, టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు పాతూరి నరేంద్రబాబు, వైసిపి నాయకులు మహేష్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రైతుకు పాస్‌బుక్‌ను అందిస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి

తాళ్లపూడి : ప్రభుత్వ రాజ్యముద్రతో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు కూటమి ప్రభుత్వం అందిస్తోందని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తాడిపూడిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో రైతులకు పట్టాదార పాసు పుస్తకాలను ఆయన అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ రాణి సుస్మిత, ఎంపిడిఒ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, కొవ్వూరు ఎఎంసి ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, కూటమి నాయకులు నామన పరమేశ్వరరావు, సిద్ధ దుర్గారావు, ఐ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కడియం : జనవరి 2 నుంచి 9వరకూ జరుగనున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిమిత్తం, మండలంలోని పలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఎం.సునీల్‌కుమార్ తెలిపారు. షెడ్యూల్లో తెలిపిన వివరాల ప్రకారం ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. శుక్రవారం దామిరెడ్డిపల్లిలో పంపిణీని ప్రారంభించామన్నారు. 3న కడియపు సావరం, 6న కడియం, 7న కడియపులంక, 9న వేమగిరి పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముద్రగడ జెమీ, ఎపిఐఐసి డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, కూటమి నాయకులు వెలుగుబంటి నాని, బి.సుబ్రహ్మణ్యం, ముమ్మిడి దేవి తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల : మండలంలోని అనంతపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపాలపురం ఎఎంసి ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు పాల్గొని రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ. నల్లజర్ల సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ రావూరి వెంకటరమణ, కూటమి నాయకులు శెట్టిపల్లి నాగరాజు, శ్రీనివాసరావు, తహశీల్దార్ పి.కృష్ణారావు, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి -మండపేట

మండపేట నియోజకవర్గంలో ఉన్న రెవెన్యూ సమస్యల నుంచి విముక్తి కల్పించాలని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు కలెక్టర్‌ను కోరారు. శుక్రవారం మారేడుబాకలో ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరితో పాటు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ ఎం.గోవిందరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ విలీనం తరువాత నియోజకవర్గం ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని సూచించారు. గత వైసిపి సర్కారు హయంలో జరిగిన భూసర్వేపై విమర్శలు గుప్పించారు ఇప్పుడు గ్రామాల వారీగా ఈ తప్పులన్నీ సరిదిద్దాలని కోరారు. అలాగే నేలటూరులో తహశీల్దార్ జి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జెసి మేఘస్వరూప్, నేలటూరు సర్పంచ్ కుక్కల వీరన్న, మాజీ వైస్ ఎంపిపి నెక్కంటి శ్రీరామ్‌జీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -నల్లజర్ల

ఈనెల 10, 11తేదీల్లో గుంటూరులో నిర్వహించే రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల శాఖ పిలుపునిచ్చింది. యుటిఎఫ్ మండల సమావేశంలో శుక్రవారం నల్లజర్లలో జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు పదోతరగతి వంద రోజులు యాక్షన్ ప్లాన్‌లో సెలవు దినాల్లో మినహాయింపు ఇవ్వాలని, 12వ పిఆర్‌సి కమిషన్ నియమించాలని, డిఎలు అందివ్వాలని తీర్మానించారు. ఐఆర్ ఇవ్వాలని, పిఇటిలకు ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగోన్నతులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్‌ఎస్ఎస్.మనోహర్‌కుమార్, మండల అధ్యక్షులు బి.కిషోర్, జిల్లా కౌన్సిలర్ పివి.అప్పారావు, టి.నాగేశ్వరరావు, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు కె.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కీర్తి చేకూరికి చిత్ర పటం బహూకరణ

ప్రజాశక్తి -మండపేట



మండలంలో మారేడుబాక విచ్చేసిన కలెక్టర్ కీర్తి చేకూరికి మండపేట ఎంపిఎస్ 9వ తరగతి విద్యార్థిని మానేపల్లి కీర్తి చిత్ర పటాన్ని బహుమతిగా అందజేశారు. కలెక్టర్ గురువారం పట్టాదార్ పాస పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి మారేడుబాక వస్తున్నారని తెలుసుకున్న విద్యార్థిని కీర్తి అప్పటికప్పుడు తరగతి గదిలో కలెక్టర్ చిత్రాన్ని పెన్సిల్ ఆర్ట్‌తో చిత్రీకరించింది. అనంతరం మారేడుబాక వెళ్లి కలెక్టర్‌కు అందించింది. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిని అభినందించారు. విద్యార్థిని స్కూల్ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ చిత్రలేఖనం ఉపాధ్యాయులు సౌధాఘర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, విద్యార్థులు వర్షిత, అఖిల, వరుణ్, తదితరులు,పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలకు మరోసారి ఐఎస్‌ఒ ధ్రువీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు మరోసారి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను సాధించి తన ఉనికిని చాటుకుంది. నాణ్యమైన విద్యాబోధన, సమర్థవంతమైన పరిపాలన, పర్యావరణ పరిరక్షణ, సమాచార భద్రత, ఇంధన నిర్వహణ వంటి కీలక విభాగాల్లో కళాశాల ప్రదర్శిస్తున్న నిబద్ధతకు గుర్తింపుగా పలు ఐఎస్‌ఒ ధ్రువీకరణ పత్రాలు లభించాయి. అక్రిడిటెడ్ సర్టిఫికేషన్ బాడీలు నిర్వహించిన తనిఖీలు, ఆడిట్‌ల అనంతరం కళాశాలకు ఐఎస్‌ఒ ప్రమాణాల్లో నాణ్యత, నిర్వహణ వ్యవస్థ, పర్యావరణ నిర్వహణ వ్యవస్థ,విద్యా సంస్థల నిర్వహణ వ్యవస్థ, సమాచార భద్రత నిర్వహణ, ఇంధన శక్తి నిర్వహణ వ్యవస్థ విభాగలలో రీ-సర్టిఫికేషన్ లభించింది ఐఎస్‌ఒ 9001:2015, ఐఎస్‌ఒ 14001:2015, ఐఎస్‌ఒ 21001:2018, ఐఎస్‌ఒ 27001:2022, ఐఎస్‌ఒ 50001:2018 పత్రాలు అందాయి. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, వివిధ విభాగాల అధిపతులు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్, అధ్యాపకులు, సిబ్బంది సమక్షంలో ఈ పత్రాలను అధికారికంగా అందజేశారు

డ్రెయినేజీ పనులను పూర్తి చేయాలి


ప్రజాశక్తి- గోపాలపురం



పనులను పరిశీలిస్తున్న డిఇఇ పార్వతి

స్థానిక పంచాయతీ వెనుక వీధుల్లో జరుగుతున్న డ్రెయినేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ ఎస్.పార్వతి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఎఇ బంగారయ్యతో కలిసి ఆమె ఈ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోపాలపురంలో పలుచోట్ల రూ.80 లక్షల జడ్‌పి నిధులతో 9 పనులు చేపట్టామన్నారు. స్థానిక పంచాయతీ అనుకుని వెనుక సుమారు 60 మీటర్ల మేర రూ.12 లక్షలతో డ్రయినేజీ, కల్వర్లు పనులు చేపడుతున్నామన్నారు. రోడ్డు క్రాసింగ్ వద్ద కల్వర్టు పనులను పూర్తి చేయాలని స్థానికులు ఆమెను కోరారు. కల్వర్టుకు స్లాబ్ వేసి అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. వారి వెంట ఇంజినీరింగ్ అసిస్టెంట్ కోటి ఉన్నారు.

కార్టూ'నిజం'



సరళ వందనం సేవలు ఎనలేనివి

ఉద్యోగ విరమణ సభలో పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్‌గా సేవలందించిన ఎస్.సరళ వందనం చేసిన సేవలు ఎనలేనివి అని పలువురు అధికారులు, నాయకులు అన్నారు. సరళవందనం ఉద్యోగ విరమణ సభను శుక్రవారం పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్, స్పెషల్ కలెక్టర్ పిఎ రాజేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు డి.చంద్రశేఖర్, బాలకృష్ణ, ఐ.ముక్కంటి, ఎన్.మల్లేశ్వరరావు, కె.ఆంజనేయులు, ఎస్.కనకరాజు, వెంకటేశ్వర్లు, సబ్ డివిజనల్ అధికారులు, వివిధ యూనిట్ల ఎస్‌డిసిలు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు అభివృద్ధిలో సరళవందనం చేసిన కృషి మరువలేమనానరు. కష్టపడి పని చేసే నిబద్ధత కలిగిన అధికారిగా ఆమె అందరి మన్ననలు పొందారని తెలిపారు. అనంతరం ఆమెకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సరళ వందనం మాట్లాడుతూ తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సిబ్బంది, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సరళవందనంకు జ్ఞాపికను అందిస్తున్న పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్ తదితర అధికారులు



పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరిస్తున్న సిబ్బంది

అర్బన్‌లో రూ.20కే కేజీ గోధుమ పిండి: జెసి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు పోషకాహార భద్రతను మరింత బలోపేతం చేయడం, ఆహార వైవిధ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలో జనవరి 1 నుంచి ప్రతి రైస్ కార్డుకు 1 కేజీ గోధుమ పిండి ప్యాకెట్‌ను రూ.20కే పంపిణీ చేస్తున్నామని జెసి వై మేఘస్వరూప్ తెలిపారు. శుక్రవారం 23వ వార్డు పరిధిలోని చందా సత్రం సచివాలయం వద్ద ఉన్న రేషన్ షాపులో గోధుమ పిండి పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో గోధుమ పిండిని పంపిణీ చేస్తుందన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని 105 చౌక ధరల దుకాణాల పరిధిలో ఉన్న 83,482 రైస్ కార్డుదారులకు మొత్తం 62.400 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి కేటాయించారన్నారు. రేషన్ సరుకులతో పాటు రూ.20 రూపాయిలు చెల్లించి కేజీ గోధుమపిండి ప్యాకెట్‌ను పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి.పార్వతి, రాజమహేంద్రవరం అర్బన్ తహశీల్దార్ పాపారావు, రేషన్ షాప్ డీలర్ రాగోలు సూరిబాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం చిక్కాలపాలెం గ్రామానికి చెందిన దొంగ జయశంకర్ యువకుడు అదృశ్యమైనట్టు ఫిర్యాదు అందిందని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. జయశంకర్ గత నెల డిసెంబర్ 31న ఇంటి నుంచి బయటకు వెళ్లాడని, తిరిగి రాలేదన్నారు. ఆచూకీ తెలియకపోవడతో జయశంకర్ తల్లి ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. వివరాలు తెలిసిన వారు 9440796662 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పేకాట, కోడిపందేలపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-గోకవరం

ఇటికాయలపల్లి, రంప ఎర్రంపాలెం గ్రామాల్లో కోరుకొండ సి.ఐ ఎస్‌వివిఎస్.మూర్తి ఆధ్వర్యంలో గోకవరం ఎస్ఐ విఎన్‌వి.పవన్‌కుమార్, ఉమెన్ ఎస్ఐ బి.నాగమణి బృందాలు పేకాట, కోడిపందాల శిబిరాలపై దాడులు చేశారు. 10 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.13వేల నగదు, 2 కోడి పుంజులు, రెండు కోడి కత్తులు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసులు నమోదు చేశామన్నారు. మండలంలో జూదాలను నిర్వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు దేవరపల్లి పోలీసులు తెలిపారు. ఉదయం పొలం పనులకు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. మృతిరాలి వివరాలు తెలిస్తే దేవరపల్లి పోలీసులను సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ శివారు దాబా సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ముందు వెళుతున్న బైకు చక్రంలోకి సంచి ఇరుక్కుని పడుపోగా, వెనక నుంచి వస్తున్న మరో బైకు ఢీకొట్టడంతో రోడ్డు పైనుంచి వస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్ అతనిపై ఎక్కడంతో ఉప్పలపాడు గ్రామానికి చెందిన బండారు దుర్గాప్రసాద్ (35) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ శివ నాగబాబు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గోదావరిలో మహిళ గల్లంతు

ప్రజాశక్తి - కొవ్వూరు

రోడ్డు కం రైలు వంతెనపై నుంచి నదిలో దూకిన మహిళ గల్లంతైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు దేవరపల్లి మండలం దుద్దుకూరుకు చెందిన ధనలక్ష్మికి విజయలక్ష్మి అనే కుమార్తె ఉంది. 2020లో ఆమెను మండపేటలకు చెందిన భూసాల విజయ్‌కుమార్‌కు ఇచ్చి వివాహం చేసింది. ఆ దంపతులకు ఏడాదిన్నర వయస్సున్న కుమార్తె లక్ష్మీప్రసన్నఉంది. ఇదిలా ఉండగా ఇటీవల భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు వచ్చాయి. విషయం తెలుసుకున్న ధనలక్ష్మి మండపేటలో కుమార్తె విజయలక్ష్మి ఇంటికి వెళ్లింది. తీవ్ర మనస్థాపం చెందిన ఆమె కుమార్తె, మనవరాలిని తీసుకుని రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్‌కు శుక్రవారం చేరుకుంది. ఆత్మ హత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా కోటిపల్లి బస్టాండ్ వద్ద ఆటో ఎక్కి రోడ్డు కం రైలు వంతెన మధ్యలో దిగారు. ఆటో దిగిన కొద్ది సేపటికి ధనలక్ష్మి హఠాత్తుగా వంతెన పైనుంచి నదిలోకి దూకేసింది. అటుగా వెళ్తున్న ప్రయాణికులు గుర్తించి వెంటనే విజయలక్ష్మి, లక్ష్మీప్రసన్నను పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ సిఐ పి.విశ్వం వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సంఘం బలోపేతానికి కృషి

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్-16) సంఘం బలోపేతానికి కృషి చేస్తామని పలువురు అన్నారు. సంఘం రూపొందించిన 2026 క్యాలెండర్‌ను శుక్రవారం ఎంఇఒలు ఎ.మంగాయమ్మ, మోకా ఉమా ఆవిష్కరించి మొదటి క్యాలెండర్‌ను డిటి సూరిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు వాకపల్లి అప్పారావు, నీలపల్లి హైస్కూల్ హెచ్‌ఎం రాధాకృష్ణ తదితరులు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై యూనియన్ సంఘటితంగా పోరాటం చేయడంతో పాటు సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కాశి శ్రీనివాసరావు, కోశాధికారి నాగాబత్తుల శ్రీను, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్వదేశానికి ప్రసాద్ మృతదేహం

ప్రజాశక్తి - అమలాపురం

ఇజ్రాయిల్ దేశంలో మరణించిన జిల్లా చెందిన వ్యక్తి మృతదేహాన్ని శుక్రవారం స్వదేశం చేరింది. వివరాలు ఇవి.. రావులపాలెం మండలం రావులపాలెంకు చెందిన వానపల్లి ప్రసాద్ ఇజ్రాయిల్ దేశంలో అషదద్ ప్రాంతంలోని సిమెంట్ ఫ్యాక్టరీలో ఉపాధి నిమిత్తం చేరాడు. అయతే అతను మిషన్ శుభ్రం చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు మరణించాడు. అయితే కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రత్యేక చొరవతో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు వానపల్లి సత్తి రాజు కుమారుడు వానపల్లి ప్రసాద్ మృత దేహాన్ని ఇండియాకు రప్పించారు. అయితే గతంలో ఇజ్రాయిల్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ వాళ్లు ఏ ర్పాటు చేసిన రూ.2,07,000 కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. శుక్రవారం జెసి టి.నిశాంతి చేతుల మీదుగా ఇజ్రాయిల్ ఆంధ్రప్రదేశ్ గ్రూప్ వారు సమకూర్చిన రూ. 2,85,000 మొత్తాన్ని వానపల్లి ప్రసాద్ కుటుంబా నికి అందజేశారు. కార్యక్రమం లో జెసి మాట్లాడుతూ ఇజ్రాయిల్ ఎపి గ్రూపు సమకూర్చిన ఆర్థిక సహాయం పట్ల గ్రూప్ సభ్యులకు మ తుని కుటుంబం తరపున ధన్యవాదాలు తెలిపారు .ఈ సహాయక చర్యలలో నోడల్ అధికారి కె.మాధవి, సమన్వయ అధికారి జి.రమేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.కాశీ విశ్వేశ్వరరావు, ఎపితెలుగు గ్రూపు సభ్యులు కొమరాజుల విజయ దుర్గప్రసాద్, శిలారి సురేష్.కొసన రాజు. మాకినీడి దుర్గా, వరప్రసాద్, బొరుసు బాలాజీ, కెసిఎం సిబ్బంది పాల్గొన్నారు.

11 నుంచి పడవల పోటీలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం


బోటును రన్ చేస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

సంక్రాంతి సంబరాలు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ పడవల పోటీలు, ఈతల పోటీలు రంగోలి పోటీలు, పతం గులు పోటీలు, ఈనెల 11, 12, 13 తేదీల లో సమర్ధవంతంగా నిర్వ హిస్తామని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. కోనసీమ భౌగోళిక పరిస్థి తులు అందాలు విశిష్టతను విశ్వవ్యాపితం చేయాలని కమిటీ సభ్యులకు, ప్రజాప్ర తినిధులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని పులిదిండి గ్రామంలో కయాకింగ్ డ్రాగన్ బోటింగును కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్‌పి రాహుల్ మీనా, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావులు లాంఛనం గా ప్రారంభించారు. అనంతరం మూడు రోజుల పాటు నిర్వ హించనున్న పోటీల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లను వారు పరిశీలిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర పండుగగా ఈ యొక్క ఉత్సవ పోటీలను మూడు రోజులపాటు పకడ్బందీ రక్షణ భద్రత ఏర్పాట్ల మధ్య విజయవంతంగా నిర్వహిం చాలని అధి కారులను ఆదే శించారు. సందర్శకులు తాకిడి కి అనుగుణంగా జాగ్రత్తలు పాటించాలన్నారు. కయాకింగ్, డ్రాగన్ బోటింగ్ పోటీల నిర్వహణకు ముందే స్పష్టమైన ప్రణాళిక, భద్రతా ప్రమాణాలు, సాంకేతిక నియమాల పట్ల మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పడవ లు, ప్యాడిల్స్, లైఫ్ జాకెట్లు రక్షణ బోటు,సేఫ్టీ బోట్ మెడికల్ టీం వంటి కనీస సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలన్నారు.గత ఏడా ది కన్నా ఈ ప్రాంత విశిష్టత కు వన్నె తెచ్చే విధంగా రెట్టింపు ఉత్సాహంతో ఈ ఏడాది నిర్వహించాలని ఎంఎల్ఎ బండారు సత్యా నంద రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ యొక్క డ్రాగన్ పోటీలకు గుర్తింపు తేవాలని సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ కమిటీ సభ్యులకు సూచించారు.. ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు యొక్క ఈవెంట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలన్నారు భవిష్యత్తులో ఈ ప్రాం తం టూరిజం హబ్ గా తీర్చిదిద్దబడి సత్ఫలిలను ఇచ్చేలా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవడం హర్షనీయమ న్నారు జిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ రాహుల్ మీనా ప్రసం గిస్తూ అఖండ గోదావరి తీర ప్రాంత సాంస్కృతి సాంప్రదా యాలను ప్రతిబింబించేలా సంక్రాంతిని పురస్కరించు కొని ఈ ఉత్సవాలు నిర్వ హించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమం లో ఆర్‌డిఒ పి.శ్రీకర్, డిఎస్‌పి మురళీమోహన్, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, తహశీల్దారు ఆర్‌డి రామచంద్రమూర్తి, మండల స్థాయి అధికారులు, శ్రేయ మీడియా బ ందం బోటు ఫెస్టివల్ కమిటీ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత కోసం రిజ్యూమ్ బిల్డింగ్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నిరుద్యోగ యువతతో పాటు వివిధ సంస్థల్లో సరైన నైపుణ్య ధ్రువపత్రాలు లేక తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగుల జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యం www.naipunyam.ap.gov.in పోర్టల్‌లో రిజ్యూమ్ బిల్డింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి విజిడి.మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులు తమ వృత్తి అనుభవం, నైపుణ్యాలు, శిక్షణ వివరాలను ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఉద్యోగావకాశాలు, మెరుగైన వేతనాలకు అనుగుణంగా ప్రామాణిక రిజ్యూమ్‌ను సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. పని చేస్తున్నప్పటికీ తగిన నైపుణ్య ధ్రువపత్రాలు లేక తక్కువ వేతనాలు పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆఫ్ స్కిల్లింగ్, స్కిల్ సర్టిఫికేషన్, ఉద్యోగ మేళాలు, ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందొచ్చన్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా రూపొందిన రిజ్యూమ్‌లు కంపెనీలకు సులభంగా అందుబాటులో ఉండటంతో ఉద్యోగ నియామక ప్రక్రియ వేగవంతమవుతుందన్నారు. తద్వారా అభ్యర్థుల ఆదాయం, జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి


దాతలకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న అర్చకులు

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని శుక్రవారం రావులపాలెం మండలం కోమరాజు లంకకు చెందిన కర్రి శేష నిహారిక, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు విఘ్నేశ్వరస్వామి నిత్య అన్నదాన నిధికి రూ.23,300 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.


నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ సభలో పాల్గొన్న ప్రముఖులు, యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - రావులపాలెం

ఆంగ్ల ఉపాధ్యాయుడు కప్పల నాగేశ్వరరావు సేవలు ఆదర్శనీయమని విక్టరీ సంస్థల అధినేత డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోతంశెట్టి కనికిరెడ్డి, స్కూల్ ఛైర్మన్ నందం వీరవెంకట సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు ఎం.జానకీ దేవి అధ్యక్షతన జరిగిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు మా స్కూల్లో విద్యార్థులకు ఆంగ్లం బోధించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారు. ఆయన ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ఆయన సేవలు ఇంకా మా విద్యార్థులకు అవసరమన్నారు. ఆయన రిటైర్డ్ అయినప్పటికీ మా స్కూల్లో విద్యార్థులకు ఆంగ్లం బోధించాలని కోరారు. అనంతరం గొలుగూరి వెంకట రెడ్డి, మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు అందర్నీ కలుపుకుంటూ పోయే వ్యక్తన్నారు. జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్ సోమేశ్, జూనియర్ డిగ్రీ కాలేజ్‌ల ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, రావులపాలెం మండల జెడ్‌పిటిసి సభ్యులు కె.శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాలాజీ, యుటిఎఫ్ మండల కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర ఎస్‌టియు ఉపాధ్యాయ వాణి సంపాదకులు కెవి.శేఖర్, జిల్లా నాయకులు జి.నాగేశ్వరరావు, మండల నాయకులు కరప శ్రీనివాస్ కె.నాగేశ్వరరావు, నాగ కుమార్, శ్రీనివాసరాజులు, హెచ్‌ఎం యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ రామచంద్ర మూర్తి, రిటైర్డ్ హెచ్‌ఎం సాయిరాం, సుబ్బరాజు, అల్లూరి సీతారామరాజు యూనియన్ ప్రెసిడెంట్ దుళ్ళ వెంకటేశ్వరరావు, హైస్కూల్ ఉపాధ్యాయులు, మండల ఉపాధ్యాయులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం


పాస్ పుస్తకాలు అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు రూపొందించిందని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఉప్పలగుప్తంలో శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ జి.లలిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భూ రీ సర్వే పూర్తయిన సన్నవిల్లికి చెందిన 648 మంది రైతులకు భూమి యాజ మాన్యపు హక్కు పత్రం పట్టాదారు పాస్ పుస్తకాలు ఎంఎల్ఎ ఆనందరావు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ,తెలుగు రైతు మండల అధ్యక్షుడు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, సహకార సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్, కూటమి నాయకులు అడబాల సత్యనారాయణ, రవణం మధు, చిక్కం సూర్యమోహన్, సలాది శ్రీనివాసరావు, చిక్కం భీముడు, ఎమ్ఆర్ఐ, ఆర్.నాగూర్ మీరా సాహెబ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యల పరిష్కారం


పాస్ పుస్తకాలు అందజేస్తున్న ఎంఎల్ఎ దేవవరప్రసాద్

రాజోలు : రీసర్వేతో భూ సంబంధమైన సమస్యల పరిష్కారం పరిష్కారం అవుతాయని ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం తాటిపాక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ దేవ వరప్రసాద్, ఆర్‌డిఒ మాధవి, టిడిపి ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, తాటిపాక సర్పంచ్ కోటిపల్లి రత్నమాల, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు, ఎంపిపి కడలి శ్రీదుర్గ, తహశీల్దార్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు మండలంలో..

ఆలమూరు: సంధిపూడి, పినపల్లలలో రైతులకు రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాఃఎ పుస్తకాలను సర్పంచులు తోట భవాని వెంకటేశ్వర్లు, సంగీత సుభాష్ అధ్యక్షతన జరిగిన గ్రామ రెవెన్యూ సభలో తహశీల్దార్ కెజె.ప్రకాష్ బాబుతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ నల్లా వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.


రహదారి వద్ద నరికివేసిన పచ్చని చెట్లు

పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

బొబ్బర్లంక- అమలాపురం రహదారికి ఇరువైపులా పెరిగి వాహనదారులకు నీడనిచ్చే చెట్లను విద్యుత్ శాఖ అధికారులు నరికివేస్తున్నారు. ఇటీవల కేంద్రం ఆర్‌డిఎస్ స్కీముతో రైతులకు సాగునీటికి ఆటంకం లేకుండా నిరంతర విద్యుత్ అందించేందుకు ఉచ్చిలి గ్రామంమొం ఆర్ అండ్ బిరోడ్డు నుంచి వెలిచేరి వరకూ ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటుచేశారు. వైర్లకు చెట్లు తాకుతున్నాయని సాకు చూపించి విద్యుత్ లైన్లు వేసే గుత్తే దారులు చెట్లను నరికి వేస్తున్నారు. దీంతో లక్షల రూపాయలు ఖర్చుచేసి నాటిన మొక్కలకు గొడ్డలి వేటు తప్పడం లేదు. నరికిన చెట్లను దర్జాగా ఇటుక బట్టీలకు తరలించి రూ.లక్షలతో జేబులో నింపుకుంటున్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలంటూ అధికారులు చెట్లను నాటుతుంటే విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యానికి పచ్చని చెట్లపై గొడ్డలివేటు తప్పడం లేదు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తాడిపూడిలో రూ.8 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్‌డిఒ రాణి సుస్మిత, పలు శాఖల అధికారులు, ఎఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, టిడిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, నాయకులు ఉడతా వీరేంద్ర సిద్దా దుర్గారావు, నామా కొండబాబు, ఇండుగుల రామకృష్ణ కూచిపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

4న కాటవరంలో ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని కాటవరంలో ఆదివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నారు. నియోజకవర్గంలో మొట్టమొదటి ఆయుర్వేద మందుల షాపు అయిన శ్రీ విజయ ఆయుర్వేదిక్ భండార్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆరోజు ఉదయం 10 గంటల నుంఎతీ మధ్యాహ్నం 2 గంటల వరకు. పంచాయతి కార్యాలయం పక్కన శిబిరాన్ని నిర్వహిస్తామని, ఉచితంగా వైద్య పరీక్షల చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

మురమళ్లలో క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మురమళ్ళలో దాట్ల వెంకట సీతారామరాజు జ్ఞాపకార్థంగా మెగా టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ ప్రభుత్వ విప్ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శుక్రవారం ప్రారంభించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి, గ్రామీణ స్థాయిలోని ప్రతిభను వెలికి తీవడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన, ఐక్యతతో కూడిన సమాజం నిర్మాణమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, టిడిపి మండల అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, కాలే రాజబాబు, కాకర్లపూడి రాజేష్, దాట్ల ప ద్మీరాజు కూటమి నాయకులు, అధికారులు, నియోజకవర్గ ప్రజలు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేద కుటుంబానికి 'హెల్పింగ్ హ్యాండ్స్'

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని సంధిపూడికి చెందిన కొంతమంది యువకులు హెల్పింగ్ హాండ్స్ పేరున ప్రతీ నెల ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తారు. యువత దాతృత్వాన్ని కొనియాడుతూ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు వారికి అభినందనలు తెలియజేశారు. దీనిపై సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి నెల ఈ యువత వారు కష్టపడిన దాని నుంచి రూ.3,500 సమకూర్చుకొని నిత్యావసర సామగ్రిని కొనుగోలు చేసి నిరుపేద కుటుంబాలకు అందజేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉంగరాల సత్యవతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు, సామగ్రిని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మథర్ యూత్ అధ్యక్షులు సతీష్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

13 నుంచి సంక్రాంతి ఉత్సవ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

సంతోషాలకు స్వర్గసీమ, ఆనందాలకు చిరునామా మన కోనసీమ అనే నినాదంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 13,14, 15 తేదీల్లో కోనసీమ సంక్రాంతి ఉత్సవ్-2026 నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. కోటిపల్లి రేవు లోని ఫెర్రీలో గోదావరి అందాలు మధ్య ఘనంగా సంక్రాంతి ఉత్సవ్ లోగో మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది జరిగే సంక్రాంతి ఉత్సవాలను రామచంద్రపురం పట్టణంలో విఎస్ఎం కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కోనసీమ అందాలు, గోదావరి మమకారాలు, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పప్పుల మసేను వెంకన్న, కర్రి చిట్టిబాబు, సలాది నాయుడు మాస్టర్, చందమామ వాసు, కంచుమర్తిబాబురావు తదితరులు పాల్గొన్నారు.

బస్సులను బాలాంతరం-మసకపల్లి మీదుగా నడపాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నుంచి యానాం వెళ్లే బస్సులను వారం రోజులుగా బస్సులను కేవలం కోలంక వరకు మాత్రమే తిప్పడంతో యానాం వెళ్లే ప్రయాణికులు పలు అవస్థల గురవు ఉన్నారని మేడిశెట్టి ఇజ్రాయెల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోలంకలో వేస్తున్న సిమెంట్ రోడ్డు కారణంగా ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. బస్సులను బాలాంతరం, మసకపల్లి, గోవలంక మీదుగా యానాం తిప్పితే ప్రయాణికులకు సౌకర్యం వంతంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఒ

జెవివి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

జెవివి ముద్రించిన డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు శుక్రవారం ఆవిష్కరించారు. శాస్త్రీయ దృక్పథాన్ని సమాజానికి చేరువ చేయడంలో జరిగే కార్యక్రమాల్లో సహకరించాలని జెవివి నాయకులు డిఇఒను కోరారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు, దృక్పథాన్ని పెంచే కార్యక్రమాలకు తన వంతు సాయం తప్పక అందిస్తానని డిఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు కె.భీమయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్.రవిబాబు, గౌరవాధ్యక్షులు వై.పైడియ్య టి.శ్రీగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - పెరవలి


దగ్ధమైన తాటాకిల్లు

మండలం కాపవరంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గ్యాస్ స్టవ్ నుంచి గ్యాస్ లీకై పార్ల భీముడుకు చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. ఎటువంటి ప్రాణ నష్ట జరగలేదు సమాచారం అందుకున్న తహశీల్దార్ కె.నిరంజన్ అక్కడికి చేరుకుని పరిశీలించారు. సుమారు రూ.1.40 లక్షల ఆస్తినష్టం ఉంటుందని తహశీల్దార్ తెలిపారు. బాధితుడికి తక్షణ సాయంగా 20 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించామని ఆయన తెలిపారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రాహుల్‌మీనా

పుష్కరాల నాటికి అన్ని వసతుల ఏర్పాటు : కమిషనర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

2027 పుష్కరాల నాటికి నగరంలో అన్ని మౌలిక వసతులు కల్పించి, నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. పుష్కరాల నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు, సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాలు సమీపిస్తున్నందున శాశ్వత మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్లు, డ్రెయినేజీ, వీధిలైట్లు, తాగునీరు, శానిటేషన్, పార్కింగ్, సేద తీరేందుకు ప్రత్యేక శిబిరాలు, టాయిలెట్లు వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. కేవలం పుష్కరాలకే కాకుండా శాశ్వత ప్రాతిపదికన భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలన్నారు. ప్రతీ అభివృద్ధి పనిని ఆన్‌లైన్ చేయాలన్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు వెబ్ సైట్‌లో పొందుపరచాలన్నారు. పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా ముఖ్యమంత్రి స్థాయిలో రెగ్యులర్ మానిటరింగ్ ఉంటుందని గుర్తు చేవారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, ఎస్ఇ రీటా, ఎంహెచ్ఒ వినూత్న, రుడా సిపి జివిఎస్ఎన్.మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, ఇఇలు మదర్షా అలీ, మాధవి, ఎడిహెచ్ అనిత, ఎఇలు పాల్గొన్నారు.

పార్కులను శుభ్రంగా ఉంచాలి : కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ : పార్కుల్లో అపరిశుభ్రత లేకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను నిర్వహించి శుభ్రంగా ఉంచాలని కమిషనర్ రాహుల్ మీనా సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఉదయం కంబాల చెరువు పార్కును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులోని సాహస క్రీడలు, చిన్నారులు ఆడుకునే ఆట వస్తువులు, జంతువుల బొమ్మలు, ఇతర సామగ్రిని పరిశీలించారు. పర్యాటకులు మరింత ఆకర్షితులయ్యే విధంగా చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. కంబాల చెరువు పార్కు రాజమహేంద్రవరానికే మణిహారం వంటిదని, నిత్యం ఎంతోమంది సందర్శకులు ఇక్కడకు వస్తుంటారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎస్ఇ రీటా, ఎంహెచ్ఒ వినూత్న, ఇఇలు మదర్షా అలీ, మాధవి, ఇతర సిబ్బంది ఉన్నారు.

ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో గుమ్మళ్లదొడ్డి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గోకవరం

మండపేటలో గతేడాది డిసెంబర్ 28న జరిగిన మదర్ థెరిసా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ రాష్ట్ర స్థాయి పోటీల్లో గుమ్మళ్లదొడ్డి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయిలో 100 మంది విజేతలను ప్రకటించారు. ఇందులో గమ్మళ్లదొడ్డి జడ్‌పి పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు చిత్రలేఖనంలో, ముగ్గురు విద్యార్థులు నృత్యంలో బంగారు పతకాలను సాధించారు. 14 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కాంపిటీషన్లఓ 1,200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, తర్ఫీదు ఇచ్చిన డ్రాయింగ్ టీచర్ డివివి.శ్రీదేవిని పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ పి.సురేష్, హెచ్‌ఎం కె.లక్ష్మీకాంతం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

కానూరు-నడిపల్లి కోట రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో కానూరు-నడిపల్లి రోడ్డు పనులకు ఇరు గ్రామాల సర్పంచులు నాయకుల సమక్షంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బావన మధు పూర్ణచందు, సర్పంచ్ బీర సత్యవేణిరాజు, సొసైటీ అధ్యక్షులు వాకలపూడి వీర్రాజు, ఎంపిటిసి సభ్యులు సీతయ్యనాయుడు, టిడిపి గ్రామ అధ్యక్షులు ముళ్లపూడి రాజు, జనసేన గ్రామ అధ్యక్షులు రంకిరెడ్డి ప్రసాద్, జనసేన జిల్లా సెక్రెటరీ మూర్తి, నడిపల్లి టిడిపి అధ్యక్షులు బూరుగుపల్లి రాము, క్లస్టర్ అధ్యక్షులు చిట్టూరి వెంకటనారాయణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

రానున్న గోదావరి పుష్కరాల్లోగా అన్ని దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తానని ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకుందని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడిలోని ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో నాలుగు రోజులపాటు నిర్వహించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, టిడిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కూచిభట్ల ప్రసాద్, తాళ్లపూడి ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కొండూరి లక్ష్మి, టిడిపి నాయకులు ఉడత వీరేంద్ర, సిద్ధ దుర్గారావు, ఇఒ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.